# ఇసుక లారీల అడ్డాలో పార్కింగ్ ఫీజు వద్దు

**ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**



ఆటోనగర్‌లోని ఇసుక లారీల అడ్డాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, అక్టోబర్ 24: ఆటోనగర్‌లోని ఇసుక లారీల అడ్డాలో టెండర్ల ప్రక్రియ ద్వారా పార్కింగ్ ఫీజు వసూలు చేసేందుకు జరుగుతున్న పరిణామాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి, ఆటోనగర్‌లోని ఇసుల లారీ అడ్డాలో లారీ యజమానుల ఆహ్వానం మేరకు గురువారం ఎమ్మెల్యే సదరు ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పార్కింగ్ పేరుతో ఇసుక లారీల నుంచి ఫీజు వసూలు చేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలన్నారు. పార్కింగ్ అడ్డాకు వచ్చే లారీలకు ఉచిత సౌకర్యం కల్పించాలన్నారు. ఇసుక లారీల అడ్డా గతంలో ఆటోనగర్ జాతీయ రహదారిపై ఉండేదని.. లారీల అడ్డా వల్ల పరిసర ప్రాంతాల్లో నివసించే కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో సమస్యను నాటి మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఆటోనగర్ పారిశ్రామికవాడలో స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం లారీల పార్కింగ్ ఫీజులు వసూలు చేసేందుకు టెండర్లను పిలవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు క్యామ మల్లేశ్, మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, ఇసుక లారీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదగిరిగౌడ్, ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, ఆటోనగర్ న్యూ ఇసుక లారీ అడ్డా అసోసియేషన్ అధ్యక్షుడు జగదీశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సందీప్‌రెడ్డి, దామోదర్ గౌడ్, మీనం యాదగిరి, ఎన్. వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తుల ఆహ్వానం

ఎల్బీనగర్, అక్టోబర్ 24: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల న్యాయ కళాశాలలో మహిళా గెస్ట్ ఫ్యాకల్టీకి అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. మానస ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టు కోసం విద్యార్థతలు కనీసం ఎల్ఎల్ఎంలో పీజీ ఏదైనా స్పెషలైజేషన్ చేసి ఉండాలని, ఎవరైతే నెట్,సెట్,పీహెచ్‌డీగానీ పూర్తి చేసి ఉంటారో వారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. జూరిస్‌ప్రుడెన్స్, హ్యూమన్ రైట్స్, ఆల్టర్‌నేట్ డిస్‌ప్యూట్ రిసల్యూషన్, ఇంటలెక్చువల్ ప్రాపర్టీలా, క్రిమినల్ లా , లేబర్ లా అంశాల్లో బోధనా అనుభవం ఉండాలని ఆమె కోరారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ప్రిన్సిపాల్ మానసను ఫోన్‌నంబర్ 9603617134, 6300713421 లలో వాట్సప్‌లో తమ పేరు, రెజ్యూమ్‌ను పంపించాలని ఆమె కోరారు. దరఖాస్తుదారులకు నవంబర్ 4వ తేదీన రాతపరీక్ష, ఇంటర్వ్యూలు ఉంటాయని ఆమె తెలిపారు. సెలెక్ట్ అయిన వారికి నెలకు రూ. 40వేల జీతం ఉంటుందని ఆమె తెలిపారు.

## వివిధ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 24: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ స్పోర్ట్స్ న్యూట్రిషన్, ఎమ్మెస్సీ అప్లైడ్ న్యూట్రిషన్ కోర్సుల నాలు గో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 1వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో 6వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలు వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్టు, పరీక్ష తేదీల వివరాలు త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

## పరీక్ష ఫలితాల విడుదల

ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఎంఆర్ఐ), బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఎల్‌డీ), బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (హెచ్ఐ), బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఏఎస్‌డీ) తదితర కోర్సుల మూడో సెమిస్టర్ పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్టు చెప్పారు.

## అందరూ కలిసి మెలిసి ఉండాలి

**ఎమ్మెల్యే బలాల**




ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బలాల తదితరులు.

సైదాబాద్, అక్టోబర్ 24: సైదాబాద్ పిల్లిగుడిసెల డబుల్‌బెడ్‌రూం ఇండ్ల గృహ సముదాయంలో గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల హాజరై మాట్లాడారు. రెండు పడకల ఇండ్లలో నివసించే వారందరూ ఐక్యమత్యంతో కలిసి మేలిసి ఉండాలని, అందరి అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం, అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. స్థానికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కొత్తగా శంకర్‌నగర్ నుంచి వచ్చిన మూసీ నిర్వాసితులకు వంట పాత్రలను, స్థానికంగా ఉన్న చిన్నారులకు నోటు బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చావునీ డివిజన్ కార్పొరేటర్ సలాం సాహిద్, పిల్లిగుడిసెల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు, మజ్లీస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మేకలు, కోళ్లు మృతి



బడంగ్‌పేట సాయి చైతన్య కాలనీలో మృతిచెందిన మేకలు, కోళ్లు

బడంగ్‌పేట, అక్టోబర్ 24 : అనుమానా స్థితిలో మేకలు, కోళ్లు మృతి చెందిన సంఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మీర్‌పేట సీఐ నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం.. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన వెంకటేశ్ తన సోదరుడు నర్సింహాతో కలిసి బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి చైతన్య కాలనీలో ప్లాట్ అద్దెకు తీసుకొని మేకలు, కోళ్లను పెంచుతున్నాడు. 23న బుధవారం రాత్రి పది గంటల సమయంలో బంధువులు వచ్చారని వెంకటేశ్ కాంపౌండ్ వాల్ గేటుకు తాళం వేసి పోయాడన్నారు. 24న ఉదయం 6.30 గంటలకు వచ్చి చూడగా 12 మేకలు, 36 కోళ్లు చనిపోయి ఉండటాన్ని గుర్తించాడు. మేకలు, కోళ్ల మృతి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని వెంకటేశ్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

## హైదరాబాద్ కల్లు గీత విభాగం జనరల్ సెక్రటరీగా సురేశ్



హైదరాబాద్ కల్లు గీత విభాగం జనరల్ సెక్రటరీగా కుర్మగూడ డివిజన్ సాయిలాల్‌తోటకు చెందిన బండి సురేశ్‌కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కల్లు గీత విభాగం చైర్మన్ కేశం నాగరాజుగౌడ్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భగా టీపీసీసీ రాష్ట్ర సెక్రటరీ కోట్ల శ్రీనివాస్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ బాల్‌రాజ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

*– మాదన్నపేట, అక్టోబర్ 24*

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్స్ అందజేస్తున్న శ్రీనివాస్

బడంగ్‌పేట, అక్టోబర్ 24 : సరూర్‌నగర్ మండల పరిధిలోని సుబాష్ చంద్రబోస్‌నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీనివాస్ తన కూతురు జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ సామగ్రి, ప్యాడ్లు అందజేశారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం తన కూతురి పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో పనిచేస్తే సమాజంలో మార్పు వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణవేణి, వర్షిణి, అంగన్‌వాడీ టీచర్ యశోద, మణి, బలరామ్ పాల్గొన్నారు.

## మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాల ఉద్యోగ సంఘాల నాయకులు

బడంగ్‌పేట, అక్టోబర్ 24: మాలల ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని బడంగ్‌పేట మాల ఉద్యోగ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బడంగ్‌పేట మాల ఉద్యోగుల సంఘం కన్వీనర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్‌లో ఈనెల 27న నిర్వహించే సమ్మేళన పోస్టర్‌ను స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వారు ఆవిష్కరించి మాట్లాడారు. బడంగ్‌పే మున్సిపల్ కార్పొరేషన్‌లోని మాల సోదరులు ఆత్మీయ సమ్మేళనానికి రావాలన్నారు. కార్యక్రమంలో మాల ఉద్యోగ సంఘాల నాయకులు పీ. వెంకటస్వామి, మహేశ్వర్, ఆంజనేయులు, యాదయ్య, రాములు, డాక్టర్ ఎస్ మల్లేశ్, మధు, ఎల్ శేషయ్య, బొందయ్య, రామస్వామి, కే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీ నిర్వాసితులకు భరోసా కల్పిస్తే సపోర్టు చేస్తాం

**కామారెడ్డి ఎమ్మెల్యే కాటపల్లి వెంకట రమణారెడ్డి**



తీగలగూడలో పార్టీ నాయకులతో కలిసి మూసీ పరీవాహకప్రాంతాన్ని పరిశీలిస్తున్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటపల్లి వెంకట రమణారెడ్డి



మూసారాంబాగ్ వాంబే బస్తీలో మూసీ నిర్వాసితుల సమస్యలను ఎమ్మెల్యే కాటపల్లి వెంకట రమణారెడ్డికి వివరిస్తున్న బస్తీ నాయకుడు మైలపాక రాంచందర్

మలక్‌పేట, అక్టోబర్ 24 : మూసీ నిర్వాసితులకు మెరుగైన వసతులున్నచోట పునరావాసాన్ని కల్పించిన తర్వాతే ఖాళీ చేయించాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటపల్లి వెంకట రమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ నాయకులతో కలిసి ఆయన చాదర్‌ఘట్ మూసానగర్‌లోని వినాయక్ వీధి, మూసారాంబాగ్‌లోని తీగలగూడ, ఈస్ట్ ప్రశాంత్‌నగర్, వడ్డెర బస్తీ, ఫ్రెండ్స్ కాలనీ, శాలివాహననగర్, అజయ్ హట్స్, వాంబే కాలనీ, ఆది జాంబవంతుని హట్స్ అంబేద్కర్‌నగర్ హట్స్‌లలో ఎఫ్‌టీఎల్(మూసీ రివర్ బెడ్), బఫర్ జోన్‌లలో పర్యటించి మూసీ నిర్వాసితులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. మూసీ బాధితులకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూసీని అభివృద్ధి చేస్తామంటే అందుకు తాము వ్యతిరేకం కాదని, కానీ ముందుగా మూసీ నిర్వాసితులకు పునరావాసం ఎక్కడ కల్పిస్తారో, ఏమేమి వసతులు కల్పిస్తారో బాధితుల మధ్యకు వచ్చి వారికి ఇంతకన్నా మంచి వసతులున్న చోట మెరుగైన పునరావాసం కల్పిస్తామని భరోసా ఇచ్చి నమ్మకం కలిగించిన తర్వాతే వారిని తరలించాలన్నారు. మూసీ బాధితులు ఎలాంటి ఆందోళనలకు గురవ్వవద్దని, బీజేపీ పార్టీ అండగా ఉంటుందని, నిర్వాసితుల పక్షాన ప్రభుత్వంతో పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్‌జీ, మూసారాంబాగ్, సైదాబాద్ డివిజన్ల కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి, కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, భాగ్యనగర జిల్లా ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి, కోశాధికారి టి.రమేశ్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఆవుల ప్రవీణ్‌కుమార్ యాదవ్, లింగాల హరిగౌడ్, రాంకోటేశ్వర్‌రావు, వంజరి వినోద్‌కుమార్, బొక్క మధుసూదన్‌రెడ్డి, మైలపాక రాంచందర్ డివిజన్ నాయకులు వై.సురేందర్, దినేశ్, భరత్, రాజేష్‌గుప్తా పాల్గొన్నారు.

### ఉపాధి లేకుండా పేదలు ఎలా బతుకుతారు

వాంబే బస్తీతోపాటు శాలివాహననగర్‌లోని అన్ని బస్తీ(హట్స్‌లలో)ల్లో నివసిస్తున్న బాధితులకు ఇంతకన్నా మెరుగైన వసతులు ఉన్నచోట పునరావాసం కల్పించిన తర్వాత బాధితులను ఇక్కడి నుంచి తరలించాలి. పేదల బస్తీలను కూల్చి, ఉపాధి ఉన్నచోటు నుంచి దూరంగా తరలిస్తే పేదల బతుకులు ఏమి కావాలని, ఎలా బతుకుతారని, వారి పిల్లల చదువుల పరిస్థితి ఏంటి. 40 ఏండ్లుగా ఉన్న చోటు నుంచి ఏమి తెలియని దూరపు ప్రదేశాలకు తరలిస్తే వారు ఏ రకంగా జీవిస్తారని, ప్రభుత్వం తమకు అన్ని విషయాల్లో భరోసా కల్పించిన తర్వాతే ఖాళీ చేయించాలి. అలా కాకుండా తమ బతుకులను ఆగం చేస్తామంటే తాము ఆత్మహత్యలకు కూడా వెనుకాడబోము. పేదల జీవితాలతో అడుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించదని, ప్రభుత్వానికి ఎలా బుద్ధి చెప్పాలో తమకు బాగా తెలుసు.

*– మైలపాక రాంచందర్, బస్తీ నాయకుడు*

## డిగ్రీ ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్ ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 24:ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్, మేకప్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీబీఏ, బీకామ్, బీఎస్సీ తదితర కోర్సుల ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్, మేకప్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్టు చెప్పారు.

## హోటల్ మేనేజ్‌మెంట్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల (బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ) పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల ఆరో సెమిస్టర్ మేకప్ పరీక్షలను వచ్చే నెల 8వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac .inలో చూసుకోవచ్చని సూచించారు.

## ఆర్‌పీలకు వేతనాలు పెంచాలి



ఐఏఎస్ ఎంఆర్‌డీసీఎల్ చైర్మన్ దివ్యకు వినతిపత్రం అందజేస్తున్న ఆర్‌పీ కమిటీ సభ్యులు

మాదన్నపేట,అక్టోబర్ 24 : రిసోర్స్ పర్సన్(ఆర్‌పీ)లకు వేతనాలు పెంచాలని ఐఏఎస్ ఎంఆర్‌డీసీఎల్ చైర్మన్ దివ్యకు ఆర్‌పీ కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. గత 8 ఏండ్లుగా విధులు నిర్వహిస్తున్నామని, కరోనా మహమ్మారి సమయంలో కూడా కుటుంబసభ్యులకు దూరంగా ఉండి విధులు న్విహించాము ఆరోగ్య దృష్ట్యా ఆర్‌పీలకు ఈఎస్ఐ, పీఎఫ్‌లను అమలు చేయాలని, కనీసం రూ.18వేల వేతనం ఇవ్వాలని వినతి పత్రంలో చైర్మన్‌ను కోరినట్లు కమిటీ సభ్యులు దశరథలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూసీడీ చంద్రకాంత్, యుగేందర్, ఆర్‌పీలు అండాళ్, వరలక్ష్మి, గోదావరి అరుణ వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

## యాదవ సదర్‌మేళా ఆహ్వానపత్రిక ఆవిష్కరణ



సైదాబాద్ సదర్ మేళా ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న సైదాబాద్ యాదవ సంఘం ప్రతినిధులు

సైదాబాద్, అక్టోబర్ 24 : సైదాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే యాదవ సదర్ మేళా ఆహ్వాన పత్రికను గురువారం సైదాబాద్ జైల్ గార్డెన్‌లోని శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఆవిష్కరించారు. అఖిల భారత యాదవ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మైల్‌కోల్ మహేందర్ యాదవ్ మాట్లాడుతూ.. నిజాం కాలం నుంచి సైదాబాద్‌లో నిర్వహించే సదర్ ఉత్సవాలకు ఎంతో విశిష్టత ఉందని, పశు పోషణపై ఆధారపడి జీవిస్తున్న వారందరూ కుల, మతాలకు భిన్నంగా ఉత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు. దీపావళీ మరుసటి రోజు నవంబర్ 1వ తేదీన రాత్రి 8గంటలకు సైదాబాద్ దోభీఘాట్ నుంచి డీసీపీ కార్యాలయం వరకు నిర్వహించే యాదవ సదర్ మేళాకు పాతబస్తీలోని వివిధ ప్రాంతాల నుంచి దున్నలు తరలివస్తాయన్నారు. సదర్ ఉత్సవాలకు వివిధ రంగాలకు చెందిన వారు, నాయకలు పాల్గొంటారని, అందుకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సైదాబాద్ యాదవ సంఘం అధ్యక్షులు ఆర్.మధుసూదన్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల మహేందర్, కోశాధికారి నేతుల శ్రీశైలం, ఉపాధ్యక్షులు మానుక సుధాకర్, ప్రధాన కార్యదర్శులు గడ్డం కృష్ణ, సంతోష్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నవీన్ , అఖిల భారత యాదవ సంఘం నగర జనరల్ సెక్రటరీ అశోక్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సదర్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యాదవ్ సంఘం ప్రతినిధులు

## సదర్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

మాదన్నపేట, అక్టోబర్ 24 : దీపావళి మరుసటి రోజు యాదవులు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే సదర్ మేళాను యాదవులు విజయవంతం చేయాలని చావుని సోమవారం చావుని ఉప్పర్‌గూడ యాదవ్ సంఘం ప్రతినిధులు కోరారు. సోమవారం చావుని శ్రీరామాలయంలో యాదవ సంఘం పెద్దలు సదర్ పోస్టర్ ఆవిష్కరించారు. నవంబర్ 1వ తేదీన చావుని చంచల్‌గూడ చౌరస్తాలో నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రతినిధి నిరంజన్ యాదవ్ తెలిపారు. నిజాం కాలం నుంచి నిర్వహిస్తున్న ఈ మేళాను ఘనంగా జరిపేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తునట్లు ప్రతినిధి రాంపాల్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంపత్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రాజు యాదవ్, ధన్‌రాజ్ యాదవ్, అజయ్ యాదవ్, ప్రమోద్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

**SRI INDU COLLEGE OF EDUCATION**
(Approved by NCTE, NEW DELHI, Affiliated to Osmania University, Hyd.)
VANASTHALIPURAM, RANGAREDDY Dist. www.sriinducoe.ac.in
Phone No: 040-29552591, 8074486113, 9490748341

**B.Ed-2024-2025-SPOT ADMISSIONS NOTIFICATION**
B.Ed- Total Vacancy Seats = 12
The following Candidates are not Reported / Cancelled Seat at College.

| S. No | Rank | H.T. NO. | Name | Methodology | Category | Details of Allotment |
|---|---|---|---|---|---|---|
| 1 | 8602 | 2415112150 | DANDU KONDAL | Mathematics | SC | REG_SC_OU_GEN |
| 2 | 12315 | 2425301044 | BUDIGE TEJASRI | Mathematics | BC-B | REG_BCB_OU_FEMALE |
| 3 | 13258 | 2425307073 | AKULA DIVYA | Mathematics | BC-D | REG_BCD_OU_GEN |
| 4 | 14330 | 2425201002 | PUPPALA SRUJANA | Mathematics | BC-D | REG_BCB_OU_GEN |
| 5 | 15482 | 2426504030 | KHANDKE JYOTHSNA | Mathematics | SC | REG_SC_OU_FEMALE |
| 6 | 18029 | 2415108120 | GAADE SHALINI | Mathematics | SC | REG_ST_OU_FEMALE |
| 7 | 5909 | 2425301682 | HAJARA TAHSEEN | Bio-Science | BC-E | REG_OPEN_OU_FEMALE |
| 8 | 9846 | 2425101866 | GAINI NEELIMA | Bio-Science | SC | REG_OPEN_OU_GEN |
| 9 | 10058 | 2415302484 | MITTAMIDDI MEGHANA | Bio-Science | OC | REG_SC_OU_FEMALE |
| 10 | 12835 | 2425105197 | MAREDI HEMALATHA | Bio-Science | SC | REG_SC_OU_FEMALE |
| 11 | 13668 | 2425301304 | MUDAVATH BHAGYALAXMI | Bio-Science | ST | REG_ST_UNR_GEN |
| 12 | 12865 | 2415110186 | BANOTHU ANUSHA | Bio-Science | ST | REG_ST_UNR_FEMALE |
| 13 | 14137 | 2415303113 | JYOTHI KIRAN JANNALA | Social Studies | BC-D | REG_BCA_OU_FEMALE |
| 14 | 19274 | 2425101201 | METTU SAICHARAN | Social Studies | SC | REG_SC_OU_GEN |
| 15 | 8356 | 2425101324 | MERAJ FATIMA | Social Studies | BC-E | REG_BCE_OU_GEN |
| 16 | 20765 | 2426002034 | TUDUM GEETHANJALI | Social Studies | SC | REG_SC_OU_FEMALE |
| 17 | 21610 | 2415111122 | SK SHAYEEN | Social Studies | BC-B | REG_BCB_OU_FEMALE |
| 18 | 24885 | 2415102252 | CHINTAKULA SARITHA | Social Studies | BC-B | REG_BCB_OU_FEMALE |
| 19 | 25157 | 2415207132 | A SHIRISHA | Social Studies | SC | REG_SC_OU_GEN |

The above candidates allotted by the Convener **TG Ed.Cet-2024** have not reported. and they are required to report at the college on or before **Date: 28-10-2024.** Failing which their Admission will be treated as Cancelled and will be filled up by Spot Admission on **Date : 29-10-2024 by 10:00 am onwards.** As per guidelines given by the Convener TGED.CET-2024 (Admissions).Interested candidates may attend Counseling along with relevant original Certificates and prescribed fee.
College Email ID: sriinuedn2002@gmail.com
Sd/ Principal

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ముచ్చర్లలో పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను అందజేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి

కందుకూరు, అక్టోబర్ 24 : కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ముచ్చర్ల, ఊట్లపల్లి, దాసర్లపల్లి, సాయిరెడ్డిగూడ గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పార్టీలో చురుకుగా పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ఊటు మహేందర్, మాజీ ఎంపీటీసీ మల్లేశ్, మండల నాయకులు గడ్డం నాగిరెడ్డి, కృష్ణయ్య, శ్రీను, కిషన్, రాఘవేందర్, చెన్నయ్య, రామక్రిష్ణ, దేర్గేశ్, బాల్‌రాజ్, రాజు, మహేశ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవాలి



విద్యార్థులకు కరపత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ సరిత

కందుకూరు, అక్టోబర్ 24 : ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఎంపీడీఓ సరిత అన్నారు. రంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ అండ్ యూత్ అధికారి ఐసయ్యతో కలిసి స్వచ్ఛత–హీ–సేవా పక్షోత్సవాల్లో భాగంగా కందుకూరు ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్లాస్టిక్ వేస్ట్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించడానికి ప్లాస్టిక్‌ను నిర్మూలించాలని విద్యార్థులకు సూచించారు. స్వచ్ఛతలో భాగస్వాములు కావాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మంగరాజు, లెక్చరర్లు, విద్యార్థులతోపాటు పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి పాల్గొన్నారు.

## పెండ్లి పేరుతో లైంగికదాడి.. 20ఏండ్ల జైలు శిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు,అక్టోబర్ 24(నమస్తే తెలంగాణ): పెండ్లి చేసుకుంటానని మోసపూరిత మాటలు చెప్పి బలవంతంగా లైంగిక దాడికి పాల్పడి పెండ్లికి నిరాకరించిన జినికుంట కాశీవిశ్వనాథ్(24)కు ఇరవై సంవత్సరాల జైలుశిక్ష, రూ.5వేల జరిమానా విధిస్తూ, బాధితురాలికి మూడు లక్షల పరిహారం అందించాలని న్యాయ సేవా సంస్థను ఆదేశిస్తూ రంగారెడ్డి జిల్లా ప్రత్యేక మహిళా అత్యాచార నిరోధక కోర్టు తీర్పునిచ్చింది. అదనపు పీపీ పి.మంజులా దేవి కథనం ప్రకారం..నాగిరెడ్డిగూడ గ్రామం మోయినాబాద్ మండలానికి చెందిన కాశీవిశ్వనాథ్ అదే గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమిస్తున్నానని వెంటపడి యువతికి మాయమాటలు చెప్పి బలవంతంగా లైంగికదాడికి పాల్పడ్డాడు. అనంతరం యువతి పెండ్లి చేసుకోవాలని కోరడంతో కాశీవిశ్వనాథ్ నిరాకరించడంతో బాధిత యువతి మోయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసునమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు కాశీవిశ్వనాథ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించి, తదుపరి దర్యాప్తు నిర్వహించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు, సాక్షాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితునికి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.